పత్రికాప్రకటన                                                  కాకినాడ, జూన్ 21, 2019.

జిల్లాలో వివిధ కార్పొరేషన్ల ద్వారా ఎస్.సి.,ఎస్.టి.,లకు అందించే ఆర్థిక సహాయం పూర్తి స్థాయిలో ఇచ్చేందుకు తగు చర్యలు చేపట్టాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖామాత్యులు పినిపే విశ్వరూప్ ఎస్.సి. కార్పొరేషన్ ఇడిని ఆదేశించారు.

శుక్రవారంనాడు కాకినాడ అటవీ శాఖ అతిధిగృహంలో ఎస్.సి.కార్పొరేషన్, సాంఘిక సంక్షేమ శాఖాధికారులతో మంత్రి విశ్వరూప్ సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ బ్యాంక్ లింక్డ్, నాన్ లింక్డ్ రుణాలన్నీ నూరు శాతం గ్రౌండ్ చేయాలని ఆదేశించారు. ఎస్.సి . లబ్దిదారులు ఎటువంటి ఇబ్బందులకు గురి కాకుండా వారికి రుణాలు పొందే అంశాలపై అవగాహనా సదస్సులు ఏర్పాటు చేయాలన్నారు. సఫయీ కర్మచారీ లబ్దిదారులకు నిర్దేశించిన పధకాలు అందేలా అవసరమైన చర్యలు చేపట్టాలని మంత్రి విశ్వరూప్ ఆదేశించారు. ఈ సందర్భంగా బెస్ట్ అవైలబుల్ స్కూల్స్, కార్పొరేట్ కళాశాలల్లో అడ్మిషన్ల పై  వివరాలను మంత్రి సాంఘిక సంక్షేమ శాఖ అధికారి జె.వి.రమణను అడిగి తెల్సుకున్నారు. కార్పొరేట్ కళాశాలల్లో 10/10 గ్రేడ్ పాయింట్ లు సాధించిన వారికి సీట్లు పొందకపోవడానికి సీట్ల కొరత కారణం కాబట్టి, ప్రభుత్వం దృష్టికి తీసుకువెళి, సీట్లు పెంచే ప్రయత్నం చేస్తానని మంత్రి విశ్వరూప్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ ఏ.ఎస్.డబ్ల్యూ.ఓ.లు కె.వి.వి.సత్యనారాయణ, బి.వి.ఎన్.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

( సమాచార శాఖ చే జారీ )